


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 29, నవంబర్ 2023 | పేజీలు: 04


# ఓటమి భయంతో ఎర్రబెల్లి కుట్ర: ఝాన్సీ యశస్విని రెడ్డి

## కంటతడిపెట్టిన ఝాన్సీరెడ్డి..

- మమ్ములను ఎంత ఇబ్బంది పెట్టినా ప్రజల కోసం భరిస్తాం: ఝాన్సీ యశస్వినీ రెడ్డి
- ఎర్రబెల్లి ఎన్ని కుట్రలు చేసినా పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం: ఝాన్సీ రెడ్డి
- పోలీసుల సాయంతో భయబ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు : ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 28

పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 26 ఏళ్ల అమ్మాయి చేతిలో ఓడిపోతానని భయంతో ఓటమి ఎరుగని నేతగా చెప్పుకునే ఎర్ర బెల్లి దయాకర్ రావు ఝాన్సీ రెడ్డిని పాలకుర్తి నియోజకవర్గంలో ఉండొద్దు అని పాలకుర్తి నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ కు కంప్లైంట్ చేయడంతో ఆర్ఓ ఆదేశాల మేరకు ఫ్లయింగ్ స్కడ్ తొర్రూర్ పోలీసులు ఎన్ఆర్ఐ ఝాన్సీ రెడ్డిని ఆకారణంగా నియోజకవర్గాన్ని మిగతా 2లో..





ఎన్నికల ప్రచారం చివరి రోజు అచ్చంపేట

# గులాబీ మయం

- అభివృద్ధి చేసే నాయకుడు కావాలా..? రౌడీయిజాలకు ప్రేరేపించే వారు కావాలా..?
- అచ్చంపేట గడ్డపై విజయ హ్యాట్రిక్ సాధిస్తాం..
- నా బలం, నా బలగం అంత మీరే
- జయహో, జయ జయహో బాలరాజన్న అంటూ యువకుల కేరింతలు
- ప్రాణాలు పోస్తున్నామని చెప్పి, ప్రాణాలు తీయడానికి రాజకీయం చేస్తున్నారు..
- గులాబీమయంతో జనసంద్రం మరణ అచ్చంపేట పట్టణం

2

తాగునీటి కోసం

# తన్నులు తిన్నా..

- పాలకుర్తికి సాగు, త్రాగునీటిని తీసుకువచ్చా..
- ప్రజలు ఆదరించి మరోసారి గెలిపించాలి..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు

3



# ఓటమి భయంతో ఎర్రబెల్లి కుట్రలు..



(మొదటిపేజీ తరువాయి..)

వదిలిపెట్టి వెళ్లాలని ఆదేశించడంతో తాను ఏమి చేయలేక ఏడ్చుకుంటూ వెళ్లారు..తాను పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో తాను కష్టపడ్డ సొమ్మును పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు దారాదత్తం చేయడానికి వచ్చాను.. అని దయాకర్ రావు లెక్క కమిషన్ల పేరుతో నియోజకవర్గ ప్రజలను మోసం చేయడానికి రాలేదని మంత్రి పదవులు తో కమిషన్ల డబ్బులు ఎన్నడూ సంపాదించలేదని తాను ఇప్పటికీ ఎమ్మెల్యేగా గెలిచిన తన యొక్క జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు అందిస్తానని చెప్పుకుంటూ బోరున విలపించారు..ఇప్పటికైనా పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆలోచించి మీరు యశస్విని రెడ్డిని గెలిపించినట్లయితే దయాకర్ రావు పర్వతగిరికి తరలిస్తానని శపదం చేశారు.



## ఎన్నికల ప్రచారం చివరి రోజు అచ్చంపేట

# గులాబీ మయం

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగోండ వెంకటేష్ నవంబర్ 28:**

ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో బీఆర్ఎస్ పార్టీ తాజా మాజా ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు సమక్షంలో అచ్చంపేట నడిబొడ్డున గులాబీ సంద్రంగా మారడం జరిగింది. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని మహబూబ్నగర్ రోడ్డు ప్రధాన మార్గం వెంట జమా మసీద్ వరకు వేలాదిగా గులాబీ సైన్యంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అడుగడుగునా బాలరాజు ప్రజానీకం బ్రహ్మరథం పలుకుతూ ర్యాలీలో ముందుకు సాగారు. అనంతరం జమా మసీదు దగ్గర ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు రెండుసార్లు నన్ను ఆదరించి గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు ఆశీర్వదించి ఇచ్చటగా మూడుసార్లు అచ్చంపేట గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు నా నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం 24 గంటలు మీ ముందే ఉండి ప్రజాసేవ చేస్తానని తెలిపారు. నా చిరకాల వాంఛ అచ్చంపేట నియోజకవర్గానికి సాగునీరు అందించి కృష్ణమ్మ నీటితో రైతుల పాదాలు కడుగుతానన్నారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసిన అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. ఈ ప్రాంత వాసినని చెప్పుకుంటూ రాజకీయాలు చేస్తూ రౌడీజాలకు ప్రేరేపిస్తున్న వంశీకృష్ణకు ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పింది తీరుతారన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న నల్లమల్ల ప్రజలు రాజకీయాల్లో చిచ్చుతో అల్లర్లు సృష్టిస్తూ రాజకీయాలు చేయడం సిగ్గుచేటుగా ఉందన్నారు. ఓ పక్క ప్రాణాలు పోస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న నీవు.. రౌడీయిజాలు.. గుండాయిజాలు.. చేస్తూ మనుషుల ప్రాణాలు తీయడానికి చూస్తున్నారని ఘాటుగా విమర్శించారు. నాపై దాడి జరిగిన సంఘటనలు సాక్షాత్తుగా నిఘా కెమెరాలో బందీగా పట్టుపడ్డ నీవు ఓట్లు అడగడానికి సిగ్గుగా లేదా అన్నారు. నా ప్రజలు ఒక్కసారి ఆలోచించి ఈ ప్రాంతానికి అభివృద్ధి చేసే నాయకుడు కావాలా.. లేదా రౌడీయిజాలకు ప్రేరేపించే నాయకుడు కావాలా ప్రజలే ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పి తీరాలన్నారు. నా బలం, నా బలగం అంతా మీరేనన్నారు. ఈనెల 30వ తేదీన కారు గుర్తుపై ఓటు వేసి ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ఓటరు మహాశయులను కోరారు. కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, జిపిఆర్ఎస్ చైర్మన్ గువ్వల అమల, అచ్చంపేట చైర్పర్సన్ ఎడ్ల నరసింహా గౌడ్, మాజీ చైర్మన్ తులసి రామ్ నాయక్, మైనార్టీ నాయకులు అమినోద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణలతో పార్టీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.











## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వేడుకలు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) –చారగొండ వెంకటేష్ నవంబర్ 28:**

అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమం అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. అంబేద్కర్ గ్రంథాలయంలో యువజన సంఘం నాయకులు ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంచెల అరుణ్ పాండ్యన్ మాట్లాడుతూ.. సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి, మహిళల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు అని ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొని మహత్మ జ్యోతిరావు పూలే గారి చిత్ర పటనికి నివాళి అర్పించడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పెర్మల యశ్వంత్, ఉదయ్, కుమార్, కార్తీక్, మధు, అన్వేష్, ప్రజ్వల్, పవన్, రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరికి తీవ్రగాయాలు

- ఒకరి పరిస్థితి విషమం

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) –చారకొండ వెంకటేష్, నవంబర్ 28:**

ద్విచక్ర వాహనంపై తిరుమలపురం గ్రామం నుండి అచ్చంపేటకు వెళుతున్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు కావడంతో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ ద్వారా తరలించారు. అందుకు సంబంధించిన డాక్టర్ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం తిరు మలాపూర్ గ్రామనికి చెందిన యువకులు ఈదయ్య, నిఖిల్ అచ్చంపేటకు వస్తున్న సందర్భంలో మన్ననూరు గ్రామ సమీపంలో గిరిజన భవన్ దగ్గర అదుపు తప్పి కింద పడడంతో ఈదయ్య తలపై తీవ్ర గాయాలు అయ్యావని వైద్యుడు శంకర్ నాయక్ తెలిపారు. నిఖిల్ పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ప్రథమ చికిత్స అనంతరం ఈదయ్య తలపై బలమైన గాయం కావడంతో నాగర్కర్నూల్ జిల్లాకు రెఫర్ చేయడం జరిగిందని వైద్యుడు తెలిపారు.





## తాగునీటి కోసం

# తన్నులు తిన్నా..







**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)నవంబరు28:** పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు సాగు,త్రాగునీటి కోసం తాను బాబ్లీ ప్రాజెక్టు కట్టకుండా అడ్డుకుని తన్నులు తిని నెలరోజుల పాటు జైలులో ఉండి ఈప్రాంతానికి నీటిని అందించానని పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.మంగళవారం ఎలక్షన్ల ప్రచారం ముగింపు రోజు తొర్రూర్ పట్టణ కేంద్రంలో భారీ రోడ్ షో నిర్వహించారు. పట్టణ పురవీధుల గుండా ప్రజలు దయాకర్ రావు రోడ్ కు బ్రహ్మరథం పట్టారు.రోడ్లన్నీ ప్రజల తో కిక్కిరిసి పోయాయి. ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ కొనసాగింది.అనంతరం మార్కెట్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లిని కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనతో బాబ్లీ ప్రాజెక్టు కోసం పోరాడి సీఎం కేసీఆర్తో మొర పెట్టుకుని నీటిని తీసుకువచ్చా నన్నారు. ఆనాడు తాను పది మంది ఎమ్మెల్యేలను తీసుకువెళ్తే సీఎం కేసీఆర్ పార్టీ మారు మంత్రి పదవి ఇస్తానన్నా నియోజ కవర్గ అభివృద్ధి కోసం తీసుకోలేదని,ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. మూడు గంటలు కరెంటు సరిపోతుందన్న దొంగ రేవంత్ రెడ్డి ఓటు ఎలా వేస్తారని ప్రశ్నించారు.సీఎం కేసీఆర్ 24గంటలు ఉచిత కరెంటు అందిస్తున్నారని,కాంగ్రెస్ నాయకు ల అబద్దపు ప్రచారాలు నమ్మవద్దన్నారు. నేడు తెలంగాణాలో సాగునీరు అందిస్తున్న కాళేశ్వరం, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుల ద్వారా వేల ఎకరాల పొలాల్లో పంట సాగు అవుతుందని,ఇది కేసీఆర్ దయ కాదా అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు పట్టం కట్టాలన్నారు. రాష్ట్రంలో తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి 50ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ చేయలేదని, పాలకుర్తి నియో జకవర్గంలో అత్యంత అభివృద్ధి జరిగిందన్నా రు. పెన్షన్లు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మహిళలకు కుట్టు శిక్షణ ద్వారా ప్రత్యేక ఉపాధి కల్పిస్తూ అర్హులైన వారందరికి టెక్స్టైల్ పార్కులో ఉద్యోగాలు ఇప్పించేలా ఏర్పాటు చేశానని తెలిపారు.నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి అర్హులైన వారందరికి వివిధ ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిం చింది నిజం కాదా అన్నారు. ప్రజలు తాను చేసిన అభివృద్ధిని గుర్తు ఉంచుకుని కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందజేశాన న్నారు. పాలకుర్తిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఎనలేని సేవలు చేశానన్నారు.నియోజకవర్గ అభి వృద్ధి కోసం దళిత బంధు, బీసీ బందు. కేజీ టూ పీజీ ఉచిత విద్య, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు వంటి పథకాలను అందించడం జరిగిందన్నారు. పాలకుర్తిలో బీఆర్ఎస్ గెలు పును ఎవరూ అడ్డుకోలేరన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలు ఆగం కావద్దని నిర్భయంగా కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. నియోజకవర్గ ప్రజలు తనను మరోసారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని, బీఆర్ఎస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేర న్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఆగంకావద్దని నిర్భ యంగా కారు గుర్తుకు ఓటు వేయాల న్నారు. నియోజకవర్గ ప్రజలు తనను మరోసారి గెలిపిం చేందుకు సిద్దంగా ఉన్నారని దేవరుప్పుల దౌడ్ తిస్తూన్నారని పాలకుర్తి ప్రజలు పట్టం కడతారని,రాయపర్తి ప్రజలు రంగు మార్చరని, పెద్దవం గర ప్రజలు పొలికేక పెడుతున్నారని, కొడకండ్ల జనాలు తనను మరోమారు కోరుకుంటున్నారని, దయన్న గెలుపును వారు అన్ని విదాల ఆశీర్వదిస్తున్నా తొర్రూర్లో కాంగ్రెస్ ఆది కృత ఉందని అనడంతో తాను ఇక్కడ ప్రజలకు ఏంతక్కువ చేశానని ప్రశ్నించారు. అన్ని మండలాల కంటే తొర్రూరు అభివృద్ధి రిగిందని, ఎన్నికల సమయంలో వచ్చే రం గులు మార్చే లీడర్లను నమ్మవద్దన్నారు.30వ తేదీన జరిగే ఎన్నికల్లో అమూల్యమైన ఓటు ను కారు గుర్తుకు వేసి గెలిపించాలని కోరా రు. తొర్రూర్ పట్టణం నిరంతర అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో తొర్రూరు పట్టణాన్ని అన్ని విదాలుగా అభివృద్ధి చేశాన ని లిపారు. సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, అంతర్గత రోడ్లు, పార్కు, సీసీరోడ్లు, డ్రైనేజీలు, దోబీఘాట్ నిర్మాణం, నూతన మునిసిపాలిటీ కవనం, మోడల్ మార్కెట్, ఇండోర్ స్టేడి యం, అంగడిఆవరణంలో నూతన మోడల్ మార్కెట్కు శంకు స్థాపన చేయడం జరిగిందని, ఇ



అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరి చేయిస్తామని తెలిపారు.వచ్చే వేసవి నుండి పట్ట ణంలో నిరంతరం త్రాగునీరు అం చేందుకు మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.25కోట్ల నిధులు మంజూరయ్యాయని, నియోజకవర్గాన్ని అన్ని విదాల అభివృద్ధి స్తానని హామీ ఇచ్చారు. కార్యకర్తల కోసం భీమా ప్రీమియం కట్టి చనిపో యిన కార్యకర్తల కుటుంబానికి 2 లక్షల భీమా అందజేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని, కోటీ మంది సభ్యులు గల పార్టీ మరోకటి లేదని అనుభవజ్ఞులైన సిఎం. కేసీఆర్,సమర్థవం తమైన కెటీఆర్ యువనాయకత్వం బీఆర్ఎస్ పార్టీ స్వంతం అన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ పార్టీకి, కారు గర్తుకు ఓటు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

### పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ..: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.సుధాకర్ రావు..

బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం రేషన్ కార్డుల ద్వారా ఆరోగ్యశ్రీలో ఉచిత సేవలను రూ.5 లక్షల ప్యాకేజీతో అందిస్తుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్. సుధాకర్ రావు అన్నారు.రోడ్ షోలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం గెలిస్తే రూ.15 లక్షలు ఉచిత భీమా అందిస్తుందని తన తండ్రి యతిరాజారావు పేరుతో పేద ప్రజల ఆహ్లాదం కోసం సుమారు రూ.2కోట్లతో యతిరాజారావు పార్కును ఏర్పాటు చేశామన్నారు.ఈప్రాంత ప్రజల అభివృద్ధి కోసం మంత్రి దయాకర్ రావు అన్ని విదాల కృషి చేశాడని, ప్రజలు దయాకర్ రావు చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ ఉషా దయాకర్ రావు, ఎంపీపీ అంజయ్య, జడ్పీటీసీ శ్రీనివాస్,చైర్మన్ రాంచంద్రయ్య, వైస్ చెర్మన్ సురేందర్ రెడ్డి, సీతారాములు,సోమేశ్వర్ రావు, బిందు శ్రీను,కర్నె నాగరాజు,దొంగరి శంకర్, జలీల్, రాయిశెట్టి వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలరాన్న గెలుపు కోసం ఆలయంలో ప్రత్యేక పూజలు

## చివరి రోజు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నారమళ్ళ వెంకటస్వామి

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ నవంబర్ 28:** ఎన్నికల ప్రచారం మంగళవారం రోజు ముగియడం పట్ల ఉదయం అమ్రాబాద్ మండలం తిరుమలపురం గ్రామంలో వెలసిన రేణుక ఎల్లమ్మ ఆలయంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నారమళ్ళ వెంకటస్వామి ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజ్ అన్న గెలుపు కోసం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తధానంతరం అమ్రాబాద్ లో జిబిఆర్ ట్రస్ట్ చైర్మన్ గువ్వల అమల భారీ ర్యాలీ లో పాల్గొని ప్రచారంలో ముందుకు వెళ్లారు. అమ్రాబాద్ నుండి అచ్చంపేట పట్టణా నికి భారీ బైక్ ర్యాలీ ద్వారా గులాబీ సైన్యంతో పాటు చేరుకు న్నారు. యువకులను ఉత్తేజపరచడానికి వెంకట స్వామి చిందులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు బిసమల్ల ఆనంద్, మద్దిమడుగు దేవస్థాన కమిటీ అధ్యక్షుడు పంబలి మల్లేష్, రాలగండి దేవస్థాన కమిటీ అధ్యక్షుడు నిరంజన్, మంతటి వెంకటరమణ, మద్దెల లింగంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.







# బీఆర్ఎస్ అంటే ఫ్యామిలీ రాష్ట్ర సమితి (ఎస్ఆర్ఎస్)

- తెలంగాణ సంక్షేమం కోసం ప్రాజెక్టులకు అనుమతులు
- మహారాష్ట్ర మాజీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 28:** బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి కాదని ఫ్యామిలీ రాష్ట్ర సమితి అని,తెలంగాణలో కేసీఆర్ కుటు%శీ%బమే బాగుపడింది తప్ప ప్రజలెవరు అభివృద్ధి చెందలేదని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు. మంగళవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి లేగ రాంమోహన్ రెడ్డి గెల పు కోరుతూ ఏర్పాటు చేసిన సకల జనుల విజయ సంకల్ప సభను పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులో నిర్వహించగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ప్రేమేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా ఆయన హాజరై మాట్లాడుతూ 2015లో తెలంగాణ రాష్ట్రానికి సాగు, త్రాగునీటి కోసం ప్రాజెక్టుల నిర్మాణానికి అనుమతులు ఇచ్చామని, తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన



అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో లక్షల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. మేడిగడ్డ, లక్ష్మి బ్యారేజి, కాళేశ్వరం ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయల కమిషన్ దండుకోవడం సిగ్గుచేటు అన్నారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ సంక్షేమం. కోసం ఇప్పటికే రూ.9వేల కోట్లు నిధులు ఖర్చు చేసిందన్నారు. రామగుండంలో ఫర్టిలైజర్స్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఎంతో మంది ప్రజలకు ఉపాధి కల్పించడం జరిగిందని, ప్రధాని మోడీ రైతులు పండించిన పంటకోసం మద్దతు ధరతో పాటు లక్షల కోట్ల రూపాయలను మంజూరు చేశాడని, కిసాన్ సంక్షేమ పథకం ద్వారా తెలంగాణలోని రైతులందరికి ఆర్థిక సాయం చేశారని, కేంద్ర ప్రజలకు ఉపాధి కల్పించడం జరిగిందని, ప్రధాని మోడీ రైతులు పండించిన పంటకోసం మద్దతు ధరతో పాటు లక్షల కోట్ల రూపాయలను మంజూరు చేశాడని, కిసాన్ సంక్షేమ పథకం ద్వారా తెలంగాణలోని రైతులందరికి ఆర్థిక సాయం చేశారని, కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టామని, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నా చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉండి ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, తన అభివృద్ధి కోసమే చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల పేరుతో కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి కాజేశాడని, ఇప్పటి వరకు రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టలేదన్నారు. నియోజకవర్గంలో మంత్రి దయాకర్ రావును ప్రజలు నమ్మరని, ఈఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లేగ రాంమోహన్ రెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలు అభివృద్ధి కోసం చూస్తున్నారని, అభివృద్ధి జరగాలంటే బీజేపీకి ఓటు వేయాలన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ఒకటేనని,బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నా ప్రజలు మాత్రం అభివృద్ధి కోసం చూస్తూ బీజేపీ బీజేపీ అంటూ ఆదరిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి అవడం ఖాయం అన్నారు. మోడీ ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తారని, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు.రాష్ట్రంలో బీజేపీ హవా నడుస్తుందన్నారు. ప్రజలు తెలంగాణలో బీజేపీని ఆదరించాలని నియోజకవర్గ అభ్యర్థి లేగ రాంమోహన్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ అభ్యర్థి లేగ రాంమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, నాయకులు యాప సీతయ్య, వద్దిరాజు రాంచందర్ రావు, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పూసల శ్రీమాన్, చీకటి మహేష్, పల్లె కుమార్, రంగు రాములు, మహేందర్, ఆర్. కుమార్, రవిబాబు,యాకయ్య, రాజేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ముదిరాజులు అండగా నిలవాలి

- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌడుగు శ్రీనివాస్

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 28:** 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ముదిరాజులు అండగా నిలవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మత్స్యశాఖ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర సభ్యులు గౌడుగు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముదిరాజులను బిసి-ఏ లో చేర్చడానికి ప్రయత్నం చేశాడని పలువురు కోర్టుకు వెళ్లడం వల్ల మధ్యలోనే ఆగిపోయిందన్నారు.ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజు లను బీసీ-ఏలో చేర్చాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చడం హర్షనియమన్నారు.గంగపుత్ర ముదిరాజ్ మత్స్య కార్మికులకు ఉచిత చేప పిల్లల పంపిణీ మోసమని, చెరువులోకి చేరేవరకు 90 శాతం నిధులు మంత్రి నుండి కిందిస్థాయి అధికారులు,నాయకుల వరకు స్వాహ చేస్తున్నారని పేర్కొన్నారు. ముదిరాజులకు కేవలం 10 శాతం నిధులు మాత్రమే అందుతుందన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ముదిరాజులను మోసగిస్తున్నాడని, మత్స్య సహకార సంఘంలో గిరిజనులను సభ్యులుగా చేర్చేందుకు కుట్ర చేస్తున్నాడన్నారు. ముదిరాజుల హక్కులను కాలరాసే నాయకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంద న్నారు. మొదటి నుండి ముదిరాజులకు అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ముదిరాజులను ఇబ్బందులకు గురి చేసే వారే కావాలా.. ఆదుకునే వారు కావాలా నిర్ణయించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. సమావేశంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య. పెద్దవంగర మండల అధ్యక్షుడు పులుగుజ్జ శ్రీధర్, రామారం మత్స్యశాఖ పారిశ్రామి క అధ్యక్షుడు బొల్ల వెంకన్న, యువజన ఉపాధ్యక్షులు గోపాల్, నాయకులు పాండవుల అబ్బ య్య, అలువాల రాము, రెడ్డబో యిన రవి, శంకర బోయిన ఉప్పలయ్య, రెడ్డబోయిన అశోక్, కొండరాజు, నాగన్న, రమేష్, ప్రశాంత్, సోమయ్య పాల్గొన్నారు.



## అఖిలభారత పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ బామీ రఘుపతి**

28 నవంబర్ ఈ యొక్క కమిటీలో ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలవగా పోటీలో గెలుపొందినటువంటి అభ్యర్థి గుండేటి సదానందం గారు అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగినది గెలుపొందినటువంటి గుండేటి సదానం మాట్లాడుతూ మన యొక్క కమిటీలో ఎవరికైనా అనారోగ్యం పాలాయ్ నటువంటి వారు ఉన్నచో నా వంతు నేను వారికి ఆరువేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయము అందజేయగలను మన యొక్క కమిటీలో ఏ సబ్యుడైనను అకస్మాత్తుగా మరణించిన ఎడల వారి యొక్క కుటుంబానికి 11వేల రూపాయలు ఆర్థిక సహాయము అందజేయగలనని కమిటీ సభ్యుల వారందరినీ ఒక్కొక్కరి దగ్గరికి వెళ్లి వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కరిస్తానని కమిటీకి విన్నవించడం జరిగినది ఎల్ఐసి ఫాల్స్ ఉన్నటువంటి సభ్యులు ఎవరైనాను ఆకాష్మాత్తుగా మృ తి చెందిన ఎడల అట్టి యొక్క పాసి డబ్బులను నేను కుటుంబ వెనకాల ఉండి ఇప్పించగలను నా సొంత డబ్బులతో ఆఫీస్ రెంటు దాని యొక్క మెయింటెనెన్స్ ఖర్చులను నేనే భరిస్తానని మీ ముందు తెలియపరుస్తున్నాను నన్ను నా యొక్క మనసు మంచి తత్వము మంచి గుణం ఉన్న వ్యక్తిగా నన్ను కమిటీ సభ్యులందరూ గుర్తించి నన్ను విజయవంతంగా గెలిపించినందుకు నీకు ఎల్లవేళలా రుణపడి ఉంటాను ఈ యొక్క నూతన కమిటీలో గుండా మధుసూదన్ గారికి వైస్ ప్రెసిడెంట్ గుండా మధుసూదన్ మాట్లాడుతూ మా యొక్క ప్రెసిడెంట్ గారి ఆదేశాల మేరకు వారి యొక్క సేవ సాగారాలు తీసుకుంటూ అఖిలభారత పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరి నేను మా యొక్క కమిటీ వారి సేవా సహకారాలు సలహాలు కోరుతూ అందరం కలిసి కమిటీని ముందు తీసుకెళ్లగలము దుడుక లక్ష్మణ్





క్యాషియర్ గారు గతం కమిటీలో కూడా క్యాషియర్ గా పనిచేశాను మరి ఇప్పుడు కూడా నాకు క్యాషియర్ ఇచ్చినందుకు నేను సంతోషం వ్యక్తం చేస్తున్నాను కమిటీ యొక్క లావాదేవీలను ఎప్పటికప్పుడు సభ్యులందరికీ తెలియజేయపరచగలనని కమిటీ సభ్యులకు కోరడమైనది